# కెరటం న్యూస్


( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
శుక్రవారం
01-03-2024

వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## కాంగ్రెస్, బీఆర్ఎస్ వాటర్ వార్




వివరాలు 02లో..

# మెగా డీఎస్సీకి నోటిఫికేషన్

## 11,062 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

### ఈ నెల 4నుంచి దరఖాస్తులు ప్రారంభం.. ఏప్రిల్ 2వరకు గడువు..

- రాష్ట్రవ్యాప్తంగా 11 కేంద్రాల్లో పరీక్షలు.. త్వరలో తేదీల ఖరారు
- గతంలోనే దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేయనక్కర్లేదు
- స్వయంగా విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

| | |
|---|---|
| స్కూల్ అసిస్టెంట్ 2629 | ఎస్జీటీ 6508 |
| లాంగ్వేజ్ పండిట్ 727 | పీఈటీ 182 |

కెరటం న్యూస్, హైదరాబాద్ -ఫిబ్రవరి 29:

**తెలంగాణలో** నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసిన ప్రభుత్వం.. గురువారం డీఎస్సీ కొత్త నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. తాజా నోటిఫికేషన్‌లో 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. గురువారం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ అధికారులతో కలిసి డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.

రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామక ప్రక్రి యకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 11,062 టీచర్ పోస్టులతో డీఎస్సీని ప్రకటించింది. గత ప్రభుత్వం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసిన ప్రస్తుత ప్రభుత్వం వాటికి అదనంగా 5,973 పోస్టులను చేరుస్తూ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి గురువారం డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్ర మంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతోపాటు విద్యా శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏ కేటగిరీలో ఎన్ని పోస్టులు భర్తీ చేయనున్నారనే వివరాలతో కూడిన పోస్టర్‌ను వారు మిగతా 2లో..






## రెండు లక్షల ఉద్యోగాలిస్తాం..

- బిఆర్ఎస్ ఒక్క ఎంపి సీటు గెలవకుండా చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

కెరటం న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం-ఫిబ్రవరి29:

మూడు నెలల్లో 25 వేల ఉద్యోగాలు, మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ వేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం, పేపర్ లీకేజీలు లేని పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ వైఖరిని ప్రజలు మిగతా 2లో..




## జానపద గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూత

కెరటం న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి29:

టాలీవుడ్ ఇండస్ట్రీలో విషాదం నెలకొంది. ప్రముఖ సినీ, జానపద నేపథ్య గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం ఉదయం మరణించారు. సికింద్రాబాద్ పద్మారావు నగరంలోని తన నివాసంలో మృతి చెందారని ఆయన మిగతా 2లో..

## ధరణి సమస్యలపై నేటి నుంచి స్పెషల్ డ్రైవ్..




- 9వ తేదీ వరకు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం
- ప్రతి మండలానికి ప్రత్యేక బృందాలు
- పోర్టల్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తాం: పొంగులేటి

కెరటం న్యూస్, హైదరాబాద్, ఫిబ్రవరి 29:

**ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై** నేటి నుంచి ఈ నెల 9 వరకు ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ క్రమంలో తహసీల్దార్, ఆర్డీవోలకు కూడా పలు అధికారాలను దఖలుపరిచింది. ఈ మేరకు సీసీఎల్ఏ నవీన్‌మిత్తల్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలాల వారీగా దరఖాస్తులను పరిష్కరించాలని నిర్దేశించారు. ప్రతి మండలానికి 2, 3 బృందాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాల యంలో ఏర్పాటు చేసే బృందానికి తహసీల్దార్ లేదా డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు నేతృత్వం వహించేలా చూడాలని కలెక్టర్లకు మిగతా 2లో..



## 300 యూనిట్ల ఉచిత విద్యుత్

- అన్నదాతలకు ఎరువుల రాయితీ
- ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీ
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

కెరటం న్యూస్, న్యూఢిల్లీ-ఫిబ్రవరి29:

సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆయా వర్గాలకు తాయిలాలు ప్రకటించింది. కోటి కుటుంబాలకు నెలకు 300 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే సోలార్ పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో కేబినెట్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే అన్నదాతలకు మిగతా 2లో..



## దమ్ముంటే రండి..




- పదవులకు రాజీనామా చేసి బరిలోకి దిగుదాం
- కాళేశ్వరంపై నిజాలు చెప్పి గుట్టు విప్పుతాం
- నీళ్లు ఇవ్వలేని దుస్థితితో సర్కార్: కెటిఆర్

కెరటం న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి29:

దమ్ముంటే రండి..మల్కాజిగిరిలో తేల్చుకుందాం.. అంటూ సిఎం రేవంత్‌కు కెటిఆర్ సవాల్ విసిరారు. తెలంగాణలో ఒక్క ఎంపీ సీటు అయినా గెలిచి చూపించాలని భారాసకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీకు ధైర్యముంటే సీఎం, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయండి.. మిగతా 2లో..




## ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థిగా డా.గోంగూర వెంకటేశ్వర్లు?

- తొలి జాబితాలోనే ఖరారైనట్టు పలు మీడియాల్లో ప్రచారం
- బీసీ బిడ్డకు దక్కిన గౌరవమని పలువురి అభినందనలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

త్వరలోనే జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా డా.గోంగూర వెంకటేశ్వర్లు(డా.జీవీ)ని బీజేపీ అధిష్టానం ఖరారుచేసినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఖమ్మం జిల్లా బోనకల్ మండలానికి చెందిన బీజేపీ నేత డా. జీవీ దాదాపు రెండున్నర దశాబ్దాలుగా ఖమ్మం ప్రయివేటు వైద్య రంగంలో తనదైన శైలిలో గుర్తింపు పొందారు. బీజేపీ పెద్దలు ఢిల్లీలో కీలక పరిశీలనలో ఉన్న తెలంగాణ బీజేపీ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసినట్టు గురువారం పలు మీడియాల్లో ప్రచారం మిగతా 2లో..

# 300 యూనిట్ల ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి..)

కూడా శుభవార్త తెలిపింది. ఎరువుల రాయితీకి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024 ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల రాయితీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఐదు రకాల ఎరువులపై రూ.24,420 కోట్ల రాయితీకి ఆమోదం తెలిపింది. ఏప్రిల్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు ఎరువుల రాయితీ ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. కేబినెట్ భేటీ తర్వాత కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాతో మాట్లాడారు. 300 యూనిట్ల ఉచిత విద్యుత్‌తో ఆయా కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం కింద నివాస పైకప్పు సౌర సంస్థాపనలకు కేంద్ర ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. మిగులు విద్యుత్‌ను డిస్కమ్‌లకు విక్రయించడం ద్వారా గృహాలు తమ విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని, అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని ప్రభుత్వం పేర్కొంది. 3 %ఖఔ% వ్యవస్థ ఒక గృహానికి సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ ఉత్పత్తి చేయగలదని ఆయన పేర్కొన్నారు.

## జానపద గాయకులు వడ్డేపల్లి శ్రీనివాస్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో సినీ పరిశ్రమ ప్రముఖులు,జానపద కళాకా రులు ఆయనకు నివాళులు అర్పిస్తున్నారు. దాదాపు 100కి పైగా సాంగ్స్, ఎన్నో ఫోక్ సాంగ్స్ పాడారు.గజ్జకట్టి పలు స్టేజీల మీద తనదైన ఆటపాటలతో అలరించారు. 2012 లో గబ్బర్ సింగ్ సినిమాలో 'గన్నులాంటి కన్నులున్న జున్నులాంటి పిల్ల..' అనే సాంగ్ తో ఎంతో ఫేమస్ అయ్యారు. ఈ పాటకి ఫిలింఫేర్ బెస్ట్ ప్లే బ్యాక్ సింగర్ మేల్ అవార్డు కూడా ఆయన అందుకున్నారు. కింగ్ మూవీలో ఎంత పని చేస్తివిరో..సాంగ్ పాడి యూత్ ని ఆకట్టుకున్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ వాటర్ వార్

- నేడు మేడిగడ్డకు బిఆర్ఎస్ నేతలు
- పాలమూరుకు కాంగ్రెస్ నేతలు
- పరస్పర విమర్శలతో రాజకీయ వేడి

**కెరటం న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి29:**

తెలంగాణలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాటర్ వార్ పీక్ స్టేజ్‌కి వెళ్లింది. కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలపై బీఆర్ఎస్‌ను టార్గెట్‌గా చేసుకొని కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. ఇప్పుడు అదే ప్రాజెక్టును ఆయుధంగా చేసుకొని హస్తం పార్టీపై బిఆర్ఎస్ కౌంటర్ అటాక్ ప్రారంభించింది. ఇందులో భాగంగా మార్చి 1 నుంచి చలో మేడిగడ్డ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బీఆర్ఎస్.. కాళేశ్వరం సమగ్ర స్వరూపాన్ని ప్రజలకు తెలియజెప్పే ప్రయత్నాలు ప్రారంభించింది. శుక్రవారం ఏడు బస్సుల్లో 150 మంది నేతలు మేడిగడ్డకు వెళ్లనున్నారు. అదేరోజు సాయంత్రం మేడిగడ్డ వద్ద కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరంను ప్రభుత్వం విఫల ప్రాజెక్ట్‌గా చూపే కుట్రలు చేస్తోందని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అంతేకాకుండా.. రాజకీయంగా కూడా సవాల్ విసురుతోంది.. అయితే, కాళేశ్వరంపై వచ్చిన విమర్శలకు సమాధానంగా బీఆర్ఎస్ చేపట్టిన మేడిగడ్డ పర్యటనకు కౌంటర్‌గా అధికారంలోని కాంగ్రెస్ పార్టీ మరో పర్యటనకు సిద్ధమైంది. పాలమూరు- రంగారెడ్డి పర్యటనకు పిలుపునిచ్చింది కాంగ్రెస్. రేపు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటనకు ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. అక్కడ పర్యటించి.. ప్రెస్ మీట్ లు కూడా పెట్టనున్నారు. మేడిగడ్డ.. పాలమూరు రంగారెడ్డి.. ఇలా ఇటు బీఆర్ఎస్.. అటు కాంగ్రెస్.. ఇరు వర్గాలు ఒకే రోజు రెండు దారుల్లో ప్రాజెక్టుల బాట పట్టాయి. ఇరు పార్టీల నేతల మధ్య మాటలు అదే స్థాయిలో మంటలు రేపుతున్నాయి.. ఈ క్రమంలో మార్చ్ 1.. మరింత హీట్ ఖాయమని అర్దమవుతోంది. రేపు.. మాటల వార్.. మరింత తీవ్ర స్థాయికి వెళ్లే అవకాశం ఉందని .. రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## నిరాశపర్చిన మెగా డిఎస్సీ

- 4 లక్షల మందికి 11,062 పోస్టుల నియామకమా
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్

**కెరటం న్యూస్, హైదరాబాద్-ఫిబ్రవరి29:**

మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరని అన్నారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో లతిబిజ్జీ÷తిబా దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్‌ను మారిస్తే అందరికీ లాభమైతది. . చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు.

# మెగా డిఎస్సీకి నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శించారు. కొత్తగా ప్రకటించిన పోస్టుల్లో ప్రత్యేక అవస రాలుగల విద్యార్థులకు బోధించే ఉపా ధ్యాయ నియామకాలు కూడా ఉండటం విశేషం.



**ఈ నెల 4 నుంచి దరఖాస్తుల స్వీకరణ..**

డీఎస్సీ నోటిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్లు, భాషా పండితులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ప్రాథమిక విద్యను బోధించే సెకండరీ గ్రేడ్ టీచర్లు, ప్రత్యేక అవసరాలు ఉండే విద్యార్థులకు బోధించే టీచర్లకు సంబంధించిన ఖాళీలను ప్రభుత్వం ప్రకటించింది. అయితే పరీక్షకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 4న విడుదల చేయనున్నట్లు పాఠశాల విద్య కమిషనర్ దేవసేన ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు నుంచే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో ఇచ్చిన నోటిఫికేషన్ సమయంలో 1.75 లక్షల మంది దరఖాస్తు చేశారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసినప్పటికీ గతంలో దరఖాస్తు చేసిన వారు మళ్లీ దరఖాస్తులు పంపాల్సిన అవసరం లేదని విద్యాశాఖ స్పష్టత ఇచ్చింది. కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్‌టీ) పద్ధతిలోనే డిస్ట్రిక్ సెలక్షన్ కమిటీ (డీఎస్సీ) పరీక్ష నిర్వహిస్తామని విద్యాశాఖ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 11 ఆన్‌లైన్ కేంద్రాలను గుర్తించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలలో పరీక్ష కేంద్రాలు ఉంటాయని తెలిపింది. 2023 జూలై ఒకటవ తేదీ నాటికి 18-46 ఏళ్ల మధ్య ఉన్న వారిని డీఎస్సీకి అనుమతిస్తారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లు, మాజీ సైనికోద్యోగులకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదేళ్లు, పీహెచ్‌సీలకు పదేళ్ల గరిష్ట వయోపరిమితి నుంచి మినహాయింపు ఉండనుంది. పరీక్షకు సంబంధించిన సిలబస్, సబ్జెక్టులవారీ పోస్టులు, రిజర్వేషన్ నిబంధనలకు సంబంధించిన సమాచార బులెటిన్ ఈ నెల 4న %ష్ట్రజూం:// ంఎష్ట్రశీశీశ్రీవ-ఎబ.ొవశ్రీఖఅస్త్రుఖఱ. స్త్రశీజ. ఱఅ% వెబ్‌సైట్‌లో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. డీఎస్సీ మే 20 తర్వాత 10 రోజులపాటు ఉండే అవకాశం ఉందని విశ్వసనీయంగా తెలిసింది. గత నోటిఫికేషన్‌తో పోల్చితే తాజా నోటిఫికేషన్‌లో వయోపరిమితిని రెండేళ్లు పెంచారు. ఈ మేరకు టీచర్ పోస్టుల అభ్యర్థి వయసు 01/07/2023 నాటికి 18 ఏళ్ల నుంచి 46 ఏళ్ల మధ్య ఉండాలి. ఎక్స్ సర్వీసమెన్ కేటగిరీ వారికి మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఈడబ్ల్యూఎస్, ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్లు, పీహెచ్‌సీలకు 10 ఏళ్ల వెసులుబాటు ఉంటుంది. ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే యూనిట్‌గా పరీక్షను నిర్వహించనున్నారు. ఈ పరీక్షను కంప్యూటర్ బేస్డ్ రిక్ర్యూట్‌మెంట్ టెస్ట్ (సీబీఆర్) పద్ధతిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, సంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లోని 11 కేంద్రాల్లో పరీక్ష నిర్వహిస్తారు. దరఖాస్తు చేసుకునే సమయంలోనే పరీక్ష కేంద్రాన్ని కూడా ఎంచుకోవాల్సి ఉంటుంది. మెగా డీఎస్సీని ప్రకటించినందుకు పీఆర్టీయూ నాయకులు శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్‌రావు సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉపాధ్యాయ నియామకాలు చేపట్టేందుకు డీఎస్సీని ప్రకటించడం ఇది మూడోసారి. 2017 అక్టోబర్ 21న 8,792 పోస్టుల భర్తీకి తొలిసారి టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్టీ) పేరుతో తొలిసారి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ తర్వాత 2023 సెప్టెంబర్ 5న 5,089 టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రస్తుతం 11,062 పోస్టులతో నోటిఫికేషన్ వెలువడింది. విద్యాశాఖలో ప్రస్తుతం 21 వేల టీచర్ పోస్టుల ఖాళీలున్నాయని అధికారులు గుర్తించారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను 70 శాతం ఎస్‌జీటీలకు పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేయనున్నారు. మరో 30 శాతం పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాల్సి ఉంటుంది. పదోన్నతులకు న్యాయ సమస్యలు అడ్డంకిగా మారడంతో పూర్తిస్థాయి నియామకాలు చేపట్టలేకపోతున్నారు.

**జిల్లాల వారీగా పోస్టుల వివరాలు**

ఆదిలాబాద్ 324
కొత్తగూడెం 447
హనుమకొండ 187
హైదరాబాద్ 878
జగిత్యాల 334
జనగాం 221
జయశంకర్ 237
గద్వాల 172
కామారెడ్డి 506
కరీంనగర్ 245
ఖమ్మం 575
కొమురం బీం 341
మహబుబాబాద్ 381
మహబూబ్‌నగర్ 243
మంచిర్యాల 288
మెదక్ 310
మెడ్చెల్ 109
ములుగు 192
నాగర్‌కర్నూలు 285
నల్లగొండ 605
నారాయణపేట 279
నిర్మల్ 342
నిజామాబాద్ 601
పెద్దపల్లి 93
రాజన్న సిరిసిల్ల 151
రంగారెడ్డి 379
సంగారెడ్డి 551
సిద్దిపేట 311
సూర్యాపేట 386
వికారాబాద్ 359
వనపర్తి 152
వరంగల్ 301
యాదాద్రి 277
మొత్తం 11,062

# ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

(మొదటి పేజీ తరువాయి..)

ఆదేశాలు జారీచేశారు. తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉండే రెవెన్యూ సిబ్బంది, అవసరాన్ని బట్టి ఇతర శాఖల సిబ్బందిని ఈ బృందాల్లో నియమించాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని ఆదేశించారు. కలెక్టర్లు ఏరోజుకారోజు ఆర్డీవోలు, తహసీల్దార్ల ద్వారా పురోగతిని తెలుసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్‌ల వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ధరణిలో దరఖాస్తుల ఆమోదం, తిరస్కరణల అధికారం కేవలం కలెక్టర్లకే ఉండేది. నవీన్‌మిత్తల్ జారీ చేసిన తాజా ఉత్తర్వుల్లో ఆ అధికారాలను ఆర్డీవోలు, తహసీల్దార్లకు కూడా దఖలుపరుస్తున్నట్లు స్పష్టంచేశారు. కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్.. ఇలా ఏయే అధికారి స్థాయిలో ఎలాంటి సమస్యలను పరిష్కరించాలో వివరంగా పేర్కొన్నారు. అన్ని స్థాయుల్లో పరిశీలన జరిపేలా కలెక్టర్లకు విచక్షణాధికారాలను ఇచ్చారు. దరఖాస్తుదారుడి భూమి విలువ రూ.5 లక్షల్లోపు ఉంటే ఆర్డీవో.. రూ.5లక్షల నుంచి రూ.50 లక్షల్లోపు ఉంటే కలెక్టర్లు, రూ.50 లక్షలకు పైన ఉంటే సీసీఎల్ఏ ఆ దరఖాస్తులను పరిష్కరిస్తారు. తాజా ఉత్తర్వుల ప్రకారం.. ఒక దరఖాస్తును ఆమోదించినా.. తిరస్కరించినా.. అందుకు కారణాలను స్పష్టం చేయాల్సి ఉంటుంది. కాలయాపన లేకుండా.. అధికారులకు స్పష్టమైన గడువును విధించారు. అంటే.. తహసీల్దార్ ఏడు రోజులు, ఆర్డీవో 3 రోజులు, అదనపు కలెక్టర్ 3 రోజులు, కలెక్టర్ ఏడు రోజుల్లో ఆయా దరఖాస్తులను పరిష్కరించాల్సి ఉంటుంది. అసైన్డ్ భూములు సహా టెక్నికల్ మాడ్యుల్ (టీఎం)-4 పరిధిలోని విరాసత్ దరఖాస్తులను తహసీల్దార్ పరిష్కరిస్తారు. టీఎం-10 దరఖాస్తులు జీపీఏ, ఎస్‌పీఏ, ఎగ్జిక్యూటివ్ జీపీఏలు, టీఎం-14లోని స్పెషల్ ల్యాండ్ మ్యాటర్, టీఎం-32లోని మెర్జింగ్‌కు సంబంధించిన అర్జీలకు తహసీల్దార్ పరిధిలోనే పరిష్కారం లభిస్తుంది. ఇందుకోసం తహసీల్దార్లు సెత్వార్, చేసాలా, పాత పహాణీలు, ఖాస్రా పహాణీలు, ఇతర రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తారు. టీఎం-7లో దరఖాస్తు చేసుకున్న నాలా కన్వర్షన్, టీఎం-16 పరిధిలోకి వచ్చే ప్రభుత్వం సేకరించిన భూముల సమస్యలు, టీఎ-20 లోని ఎన్నారైల భూములకు సంబంధించిన సమస్యలు, టీఎం-22లోని సంస్థలకు సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకాల జారీ, టీఎం-26 పరిధిలోని కోర్టు కేసులకు సంబంధించిన సమస్యలను ఆర్డీవోలు పరిశీలించి, పరిష్కరిస్తారు. వీటితోపాటు.. టీఎం-33 పరిధిలోని భూ సమస్యల(మార్కెట్ విలువ రూ.5 లక్షల లోపు) దరఖాస్తులను ఆర్డీవోలు పరిశీలించనున్నారు.

**శ్వేతపత్రం విడుదల చేస్తాం: మంత్రి పొంగులేటి**

ధరణిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ధరణితో రెవెన్యూ వ్యవస్థను కొల్లగొట్టారంటూ గత సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి వల్ల ఎన్నో రైతు కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని, లక్షల ఎకరాలను మాయం చేశారని ఆరోపించారు. గత సర్కారు తప్పులను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామన్నారు. ఈ నెల 9 వరకు నిర్వహించనున్న స్పెషల్ డ్రైవ్‌ల వల్ల ప్రజలు తమ విలువైన భూములను దక్కించుకుంటారని వ్యాఖ్యానించారు. భూరికార్డుల పాలిట శరాఘాతంగా ఉన్న ధరణి పోర్టల్‌ను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేస్తామన్నారు.

## ఖమ్మం బీజేపీ ఎంపీ అభ్యర్థిగా డా.గోంగూర వెంకటేశ్వర్లు?

(మొదటి పేజీ తరువాయి..)

జరిగింది. అందులో భాగంగా బీజేపీ మొత్తం వంద మంది జాబితాను విడుదల చేస్తామని ప్రకటించింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాలకు గాను గురువారం రాత్రికి 8 ఎంపీ స్థానాలకు ఖరారు చేసినట్టు ప్రకటనలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే ఖమ్మం ఎంపీ స్థానానికి గాను బీజేపీ నేత డా. జీవీ పేరును ఖరారు చేస్తున్నట్లు ప్రచారం జరిగింది.

**ఇదీ బీజేపీ నేత డా.జీవీ ప్రస్థానం..**

ఖమ్మం నగరంలో ప్రముఖ వైద్యునిగా పేరుగాంచిన శ్రీ రక్ష హాస్పిటల్స్ అధినేత, బీజేపీ నేత డా. జీవీ ప్రస్థానం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం నుండి ఆరంభమైంది. ఖమ్మం నగరంలో ఇటీవల హైదరాబాద్ నగరంలోని కార్పొరేట్ హాస్పిటల్స్‌కు ధీటుగా హై అడ్వాన్స్‌డ్ శ్రీరక్ష హాస్పిటల్‌ను ప్రారంభించుకున్నారు. బీజేపీ నేత, డా.జీవీ కి సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఎంబీబీఎస్, డీఏ, ఎండీ (ఎమర్జెన్సీ మెడిసిన్), క్రిటికల్ కేర్, అనస్థీషియా లైఫ్ స్టైల్ మెడిసిన్ ఫిజిషియన్ గుర్తింపు పొందిన డా.జీవీ తన కంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉన్నారు. అమెరికాలోని హార్వర్డ్ మెడికల్ స్కూల్ శిక్షణ పొందిన డా. జీవీ ఖమ్మంలోని శ్రీరక్ష హాస్పిటల్స్‌కు మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడిగా, శ్రీరామకృష్ణ విద్యాలయానికి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. బీసీ (బీ)(పద్మ శాలి కమ్యూనిటీ)కి చెందిన డా.జీవీకి భార్య నాగలత ఉన్నారు. డా.జీవీ, నాగలత దంపతులకు ఇద్దరు కుమార్తెలు, వారిలో సజాత అమెరికా సాఫ్ట్‌వేర్ నిపుణులు మౌర్యను వివాహం చేసుకున్నారు, మరో కుమార్తె డా.హసిత అమెరికాలో ప్రముఖ డెంటల్ డాక్టర్‌గా పనిచేస్తున్నారు. డా.జీవీ 2014లో బీజేపీలో చేరారు. వృత్తిపరమైన నేపథ్యాన్ని గుర్తు చేసుకుంటే.. గత 25 ఏళ్లుగా అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తున్నారు. 100 పడకల శ్రీరక్ష ఆసుపత్రి వ్యవస్థాపకుడిగా, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించడానికి కట్టుబడి ఉన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీ ఉచిత వైద్య సేవలకు డా.జీవీ నేతృత్వంలోని శ్రీరక్ష హాస్పిటల్ నాంది పలికింది. 15 ఏళ్ల క్రితం శ్రీరక్ష స్వచ్ఛంద సంస్థను స్థాపించి వైద్య శిబిరాలు నిర్వహించి సమాజానికి సేవలందించారు. నాయకత్వ పరంగానూ డా.జీవీ బీజేపీకి వీరవిధేయునిగా ఉన్నారు. తొలుత లోక్‌సత్తా పార్టీకి అధ్యక్షులుగా పనిచేశారు. లోక్‌సత్తా పార్టీలో పారదర్శక జవాబుదారీ పాలన కోసం వాదించారు. ప్రెసిడెంట్, లయన్స్ క్లబ్, కమ్యూనిటీ అభివృద్ధికి మరియు సంక్షేమానికి సహకరిస్తున్నారు. విశ్వహిందూ పరిషత్ కు అధ్యక్షులుగా పనిచేశారు. సాంస్కృతిక, సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం కోసం కృషి చేశారు. అధ్యక్షులుగా శ్రీ సరస్వతీ విద్యా మందిర్, పాఠశాల అభివృద్ధికి రూ.50 లక్షలు విరాళంగా ఇస్తున్నారు. రామకృష్ణ విద్యాలయానికి అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. విద్య, విలువలను ప్రోత్సహించడానికి తాను ఎన్నటికీ కట్టుబడి పనిచేస్తున్నట్టు తెలిపారు. యువత సాధికారత కోసం కృషిచేస్తానని తెలిపారు. 10 లక్షలకు పైగా చికిత్స పొందిన రోగులు, వారి పరిచారకులతో ప్రత్యక్ష పరిచయం కలిగి ఉన్నారు. యూత్ కెరీర్ గైడెన్స్, స్టార్టప్‌లు, నైపుణ్య శిక్షణ కోసం ప్రత్యేకంగా ఫౌండేషన్ ఏర్పాటు చేశారు. టెలిహెల్త్ ఇనిషియేటివ్స్ ద్వారా 300 టెలి హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన 200 కేంద్రాలతో శ్రీరక్ష టెలిహెల్త్ కేంద్రాలకు నాయకత్వం వహిస్తున్నారు.

# దమ్మంటే రండి..

(మొదటి పేజీ తరువాయి..)

నేను సిరిసిల్ల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఇద్దరం కలిసి మల్కాజిగిరిలో ఎంపీగా పోటీ చేసి తేల్చుకుందాం అని ప్రతి సవాల్ విసిరారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ముందు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆడబిడ్డలకు రూ.2,500 సహా ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని హితవు పలికారు. మాది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంకా గాంధీది ఏం కోటా రేవంత్‌ది పేమెంట్ కోటానా.. అలా సీటు తెచ్చుకున్నందుకు రేవంత్.. ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బ్యాగులు మోయాలి. ఇందుకోసం బిల్డర్లు, వ్యాపారులను బెదిరించాలి. అందుకే భవన నిర్మాణ అనుమతులు ఆపారు. ఇప్పటివరకు ఎన్ని అనుమతులు ఇచ్చారో చెప్పాలి. త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రేవంత్ తీరును వ్యతిరేకిస్తూ రోడ్డు ఎక్కుతారు. ఆయనే సీఎం అని ఎన్ని సార్లు చెబుతారు. ఆయనకు తానే సీఎం అన్న నమ్మకం లేదా? మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. పాలనలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి' అని చెప్పారు. రాష్ట్రంలో ప్రాజెక్టులపై కాంగ్రెస్ ప్రభుత్వం సిల్లీ రాజకీయాలు చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. గురువారం మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన కేటీఆర్.. మాకుకు సెన్స్ లేదని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారని.. మరి సెన్స్ ఉండి నీళ్లు వృథా పోతుంటే కాంగ్రెస్ వాళ్లు ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. రేపు మేడిగడ్డ,అన్నారం పర్యటనకు వెళ్తున్నాం. మేడిగడ్డ దగ్గర కుంగిన పిల్లర్లు, అన్నారం బ్యారేజ్ లను పరిశీలిస్తాం. అన్నారం బ్యారేజ్ దగ్గర మీడియా సమావేశం నిర్వహిస్తాం. కడియం శ్రీహరి, హరీష్ రావు ఇద్దరు రెండు బ్యారేజ్ లపై మాట్లాడుతారు. ప్రాజెక్టు కుంగడం.. ఇదేం కొత్తది కాదు. ఈ విషయంలో రాజకీయాలు చేయడం తగదు అంటూ ఉత్తమ్ కుమార్ రెడ్డి కేటీఆర్ హితవు పలికారు. డ్యాం సేఫ్టీ అధికారులు ప్రాజెక్టు కుంగిన దగ్గర సాయిల్ టెస్ట్ చేశారా?. కనీసం కింద దిగకుండా పై పైన చూసి పోవటం కాదు. దీన్ని ప్రామాణికంగా చేసుకొని మాట్లాడటం సరికాదు. మార్చి 1 తర్వాత నీళ్ళు ఇచ్చే పరిస్తితి లేదు. సెన్స్ మాకు లేదు అంటున్నారు.. ఉండి మీరు నీళ్ల వృధాగా పోతుంటే మీరేం చేస్తున్నారు?. అందర్నీ తికమక పెడుతున్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో పోటీ చేద్దాం. నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పోటీ చేస్తా. సీఎం పదవికి రాజీనామా చేసి రేవంత్ పోటీ చేయాలి. మల్కాజ్‌గిరిలో తేల్చుకుందాం.. ఇద్దరిలో ఎవరు గెలుస్తారో చూద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.

# రెండు లక్షల ఉద్యోగాలిస్తాం..

(మొదటి పేజీ తరువాయి..)

అసహ్యించు కుంటున్నారని.. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటును గెలవనీయబోమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి తీరుతామని.. ఇది దొరల ప్రభుత్వం కాదు.. ఇందిరమ్మ రాజ్యం అన్నారు. గురువారం నాడు కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యంలో గత ప్రభుత్వ దోపిడీ, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల్లో 4 హామీలను అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి హామీలో భాగంగా ఉచిత బస్సు, రూ.10 లక్షల మెడికల్ బీమా, రూ.500 గ్యాస్, రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని అన్నారు గత ప్రభుత్వాల వైఫల్యాలపై శ్వేతపత్రాల్లో అసెంబ్లీ సాక్షిగా గత ప్రభుత్వ అవినీతిని బహిరంగ పరిచామని అన్నారు. తాము కాళేశ్వరం వెళ్తే కేసీఆర్ దుర్భాషలాడారని.. ఇప్పుడు బీఆర్ఎస్ నేతలు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. ప్రజలకు నిత్యం సీఎం సహా ప్రతి మంత్రి అందుబాటులో ఉంటామని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తారని.. ప్రధాని పదవి చేపడతారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఖమ్మంలో కాంగ్రెస్ నాయకుడిపై హత్యాయత్నం..




- తృటిలో తప్పించుకున్న వైనం

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ పై హత్యాయత్నం కలకలం రేపింది. కొనిజర్ల మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, కొణిజర్ల గ్రామ మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పై ఇద్దరు దుండగులు కత్తితో దాడి చేసి హత్యాయత్నం చేశారు. మండల కేంద్రంలోని ఆయన నివాసానికి ఎదురుగా ఉన్న ఇంట్లో బుధవారం రాత్రి వివాహం జరిగింది. కాగా ఆ వివాహానికి హాజరైన రామారావు రాత్రి 12 గంటల సమయం దాటే వరకు అక్కడే గడిపారు. అనంతరం తన ఇంటి ఆవరణలోకి చేరుకుని ఇంట్లోకి వెళుతుండగా లోపలికి చొరబడిన ఇద్దరు వ్యక్తులు అకస్మాత్తుగా ఆయనపై కత్తులతో దాడి చేశారు. ఆ సమయంలో ఆయన వారిని ప్రతిఘటించే ప్రయత్నం చేసినప్పటికీ కడుపులో కత్తి పోట్లు పడ్డాయి. ఆయన తల్లి గమనించి కేకలు వేయడంతో దుండగులు గోడ దూకి పారిపోయారు. తీవ్ర రక్తస్రావం అవుతున్న రామారావు వెంటనే ఇంటి ముందు జరుగుతున్న వేడుక వద్దకు చేరుకుని కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన స్థానికులు హుటాహుటిన రామారావును ఖమ్మంలో ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించే ప్రమాదాన్ని గమనించి మెరుగైన చికిత్స కోసం కిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి కోలుకుంటున్నారు.

**వివాదాల నేపథ్యంలోనే..**

గత వివాదాల నేపథ్యంలో నే మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావుపై దుండగులు దాడి చేసినట్లు భావిస్తున్నారు. ఇటీవల చోటుచేసుకున్న ఒక భూ వివాదానికి సంబంధించిన వ్యక్తులే ఈ ఆగడానికి తెగబడినట్లు ప్రచారం జరుగుతోంది. సరిగ్గా మూడేళ్ళ కిందట కూడా ఇంటికి కారులో వచ్చిన కొందరు దుండగులు దాడికి యత్నించగా ఆయన తప్పించుకున్నారు. తాజాగా జరిగిన దాడిలో మాత్రం రామారావు తీవ్రంగానే గాయపడ్డారు. మొత్తమ్మీద అర్ధరాత్రి వేళ కాంగ్రెస్ నాయకుడిపై కాపుకాసి చేసిన హత్యాయత్నం కలకలం సృష్టించింది. హత్యాయత్నం చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

# ఖమ్మంలో మొట్టమొదటి సారిగా..

## ప్రసూన హాస్పిటల్స్‌లో అధునాతన

# కార్డియాక్, న్యూరో వైద్య సేవలు

- డా.శ్రీకర్ మిరియాల, డా. ప్రశాంతి కాట్రగడ్డ ఇద్దరూ గోల్డ్ మెడలిస్టులే
- 24గంటలూ అందుబాటులో ఇద్దరు వైద్యులు

**(ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 29, కెరటం న్యూస్)**

గుండె పోటు, బ్రెయిన్ స్ట్రోక్ రాగానే హైదరాబాద్ లాంటి నగరాలకు పరుగులు తీయకుండా ఇప్పుడు ఖమ్మంలోని ప్రసూన హాస్పిటల్‌లో ఈ రెండు ప్రధాన వైద్య విభాగాల్లో ఒకే చోట వైద్య సేవలు అందించేందుకు ఇద్దరు వైద్యులు నిత్యం 24గంటల పాటు అందుబాటులో ఉంటారని ప్రసూన హాస్పిటల్స్ యాజమాన్యం తెలిపింది. ఖమ్మం నగరంలో గతంలో ఎన్నడూలేని విధంగా కార్డియాక్, న్యూరో వైద్య విభాగంలో అత్యుత్తమ సేవలు అందించేందుకు గాను నిష్ణాతులైన ఇద్దరు గోల్డ్‌మెడలిస్టు వైద్యులు రోగులకు నిత్యం అందుబాటులో ఉంటారని ప్రసూన హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. కార్డియాలజీ విభాగంలో ఎండీ, డీఎంగా పేరుగాంచిన గోల్డ్ మెడలిస్టు డా.శ్రీకర్ మిరియాల, న్యూరో విభాగంలో ఫిజీషియన్ గోల్డ్ మెడలిస్టు డా. ప్రశాంతి కాట్రగడ్డ ఇద్దరూ ప్రసూన హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. వీరిద్దరూ వారి వారి వైద్య విభాగాల్లో మంచి పట్టున్న వైద్యులు అని మేనేజ్ మెంట్ తెలిపారు. హార్ట్ స్ట్రోక్, బ్రెయిన్ స్ట్రోక్‌కు రెండిరటికీ కలిసి అత్యుత్తమ వైద్యం



అందించేందుకు ప్రసూన హాస్పిటల్స్ ఇద్దరు ముఖ్యమైన వైద్యులు తమ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా డా.శ్రీకర్, డా. ప్రశాంతి మాట్లాడుతూ ప్రజలు తమ జీవన విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్డియాక్ వైద్యులు డా.శ్రీకర్ మాట్లాడుతూ... సెల్‌ఫోన్‌కు బంధీ కావడం మూలంగా చాలా మంది తమ ఆరోగ్యాన్ని కోల్పోతున్నారని తెలిపారు. సెల్‌ఫోన్‌ను పక్కన పెడదాం..నాలుగు అడుగులు వాకింగ్ చేద్దాం..మన ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని తెలిపారు. ఆహారపు అలవాట్లను మార్చుకోవాలనీ, గుండెను కాపాడుకుందామని తెలిపారు. ముఖ్యంగా కోవిడ్ అనంతరం ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గుండెలయను గుర్తించి ఎప్పటికప్పుడు కాపాడుకుందామని తెలిపారు. ఇప్పుడున్న ఆహారపు అలవాట్లు, ఆల్కాహాల్, సిగరెట్, తదితర నియంత్రణలేని అలవాట్లు గుండెను బలహీనంగా మార్చేస్తున్నాయని డా.శ్రీకర్ సూచించారు.ప్రసూన హాస్పిటల్స్‌లో ఆడ్వాన్స్ క్యాత్‌లాబ్ అందుబాటులో ఉందనీ బ్రెయిన్ స్ట్రోక్,హార్ట్ స్ట్రోక్ వచ్చిన వారిని రెండు వైద్య విభాగాలకు సంబంధించి ఒకే హాస్పిటల్‌లో వైద్య సేవలు అందుబాటులో ఉండటం శుభ పరిణామమని అన్నారు. న్యూరో ఫిజీషియన్ డా.ప్రశాంతి కాట్రగడ్డ మాట్లాడుతూ.. తలనొప్పి, నడుంనొప్పి, ఫిట్స్, తదితర లక్షణాలుంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయొద్దన్నారు. తలనొప్పిని తేలిగ్గా తీసుకోవద్దనీ, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన తొలి మూడున్నర గంటల్లో రోగిని హాస్పిటల్‌కు తీసుకు రాగలిగితే రోగి వయసు, ఆరోగ్య పరిస్థితులను బట్టి కాపాడుకోవచ్చని తెలిపారు.



## రామారావు పై దాడిని

# తీవ్రంగా ఖండిస్తున్నాం



- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్
- దుండగులను వెంటనే శిక్షించాలి

**కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజాసేవే పరమావధిగ పనిచేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు చేస్తున్న దాడిని మానుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రామారావు రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం అని మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రామారావు పై హత్య ప్రయత్నం, కత్తులతో విచక్షణ రహితంగా గాయపరచి దాడి చేసిన దుండగులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఈ ఘటన జరగడం మూడోసారి అని అన్నారు, ఎవరో దుండగులు కాంగ్రెస్ నేతను గాయపరచడం చాలా బాధాకరమని మండిపడ్డారు. ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్లను కఠినంగా శిక్షించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు. తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు ని ఆయన పరామర్శించారు, దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల కాంగ్రెస్ నేత రామారావు గౌరవ ప్రతిష్టలకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.

## ఆలయాన్ని ప్రణాళికాబద్ధంగా

# అభివృద్ధి చేయాలి



### జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**(ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్)**

వైరా మండలం స్నానాల లక్ష్మీపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో ఆలయ అభివృద్ధి పై, కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం 5.28 ఎకరాలలో ఉందన్నారు. ప్రధాన దేవాలయం, కమ్యూనిటీ హాల్, రెండు చిన్న దేవాలయాలు, బ్రిడ్జి, పల్లె ప్రకృతి వనం, వేస్టేజ్ షెడ్ లు ఉన్నట్లుఆయన అన్నారు. ప్రస్తుతం కాంపౌండ్ వాల్, అభిషేక మండపం, వేదిక, డార్మిటరిలు, స్నానాల గదులు, టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలన్నారు. పార్క్ ఏర్పాటుచేసి, సుందరీకరణ పనులు చేయాలన్నారు. నేచురల్ షెడ్లు, పార్కింగ్ ఏరియా ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం బెంచీలు, ఐమాస్ లైట్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. దేవాలయ అప్రోచ్రోడ్ ను అభివృద్ధి పర్చలన్నారు. పనులు చేపట్టి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా అధికారులను తీర్థాల దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణం శివరాత్రి లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన, దేవాదాయ శాఖ ఇఇ కె. దుర్గాప్రసాద్, ఏఇ బివి. రమణ, స్థపతి పి. గణేషన్, ఈవో హరి చంద్రశేఖర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైరా మార్కెట్ కమిటీ

# చైర్మన్ రేస్‌లో పరికపల్లి...

- శీనన్న అనుచరుడిగా మంచి గుర్తింపు
- 2015 నుండి పొంగులేటితో ప్రయాణం
- సేవా కార్యక్రమాల్లో తనది ప్రత్యేక గుర్తింపు
- కలెక్టర్ ఆర్.వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకున్న పరికపల్లి శ్రీనివాస్



**(కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి)**

వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి.. పొంగులేటి ముఖ్య అనుచరుడు పరికపల్లి శ్రీనివాస్ ఆశిస్తున్నట్లు సమాచారం..బీసీ వర్గానికి చెందిన పరికపల్లి శ్రీనివాస్ 2015 నుంచి పొంగులేటితో ప్రయాణం మొదలు పెట్టాడు శీనన్న ఆశీస్సులతో 2019లో పెద్దమునగాల గ్రామ సర్పంచ్ గా పోటీచేసి 559 భారీ మెజారిటీతో గెలుపొందారు. అతని మంచితనాన్ని మెచ్చుకొని అతను చేసేటువంటి సేవలను గుర్తించి 2020లో దిశ కమిటీ సభ్యుడిగా ఎంపికయ్యారు, 2021లో బీఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. గ్రామ పంచాయతీలో ఆయన చేసినటువంటి అభివృద్ధి పనులు, సేవలను గుర్తించిన అప్పటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ చేతుల మీదుగా ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచ్ అవార్డు గ్రహీతగా మెమొంటోని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. శీనన్నకి నమ్మిన బంటుగా పొంగులేటికి వీరాభిమానిగా మండలంలో మంచి పేరు గుర్తింపు ఉన్న నాయకుడు పరికపల్లి శ్రీనివాస్ ఎప్పుడు అందరికి అందుబాటులో ఉండే నాయకుడు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన ఆరోగ్య పరంగా కానీ, ఆర్థిక పరంగా కానీ నేనున్నానంటూ భరోసానిచ్చి ఆర్థిక సాయం చేయడంలో ముందుంటాడు. అతను చేసే మంచి పనులను పార్టీ గుర్తించి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అనుచరుడిగా పేరున్న పరికపల్లి శ్రీనివాసరావుకి వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే బాగుంటుందన్నారు. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గెలుపు కొరకు కృషి చేసి కీలక పాత్ర పోషించారు.

## డీఈఓ ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన

# టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

**(ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి)**

గురువారం టీఎన్జీఓ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్వర్యంలో విద్యాశాఖ ఫోరమ్ కాలమని ని జిల్లా విద్య శాఖ అధికారి సోమశేఖర శర్మతో కలిసి ఆవిష్కరించిన టీఎన్జీఓ ఖమ్మం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్, ఆర్.వి.ఎస్. సాగర్ నూతన సంవత్సర 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.గురువారం ఐడిఓసి లోని విద్యా శాఖ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు మహమ్మద్ యూసఫ్,నగేష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎస్. ప్రసాద్,ల ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చంచు వీరనారాయణ, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి,వైరా యూనిట్ అధ్యక్షురాలు స్వప్న ,హాస్పిటల్ ఫోరమ్ కార్యదర్శి హబీబ్, టీఎన్జీఓ జిల్లా మరియు ఐడీఓసి



బాధ్యులు ,వై. శ్రీనివాసరావు, సైదులు దేవేందర్, కార్యాలయం సూపరిటెండెంట్ చావాశ్రీనివాస్రావు ,ధన,జి.స్వర్ణలత,శశికుమారి, శ్రీదేవి ,జరీన, సునీత సత్యం, కే.వి.రామారావు, నందకిశోర్, షకీల్ అహ్మద్, జీలాని, రెహమాన్, కిరణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ నిర్మాణాల్లో వెగం పెంచండి : మంత్రి తుమ్మల



**(ఖమ్మం, ఫిబ్రవరి 29, కెరటం న్యూస్)**

గురువారం ఖమ్మం మెడికల్ కాలేజీ నిర్మాణ సంస్థ ప్రతినిధులు ద్రుమతారు కన్సల్టెన్సీ వారు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర రావుని కలిసి, ఖమ్మం జిల్లాలో చేపట్టే మెడికల్ కాలేజీ శాశ్వత భవన నిర్మాణాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడుతూ, ఇప్పటికే మెడికల్ కళాశాలలో మొదటి విద్యా సంవత్సరము ఆరంభించబడినందున, ఈ నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయాలని, అదే విధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మాణాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మెడికల్ కళాశాల నిర్వహణకు పాత కలెక్టరేట్ భవనాన్ని వాడుతున్నరని, కొత్త భవన నిర్మాణానికి 5 ఎకరాల స్థలం అందుబాటులో ఉన్నదని మెడికల్ కళాశాల భవనము వసతి గృహము, ప్రిన్సిపాల్ క్వార్టర్స్ నిర్మాణాలు చేపట్టుచున్నామని సంస్థ ప్రతినిధులు తెలుపగా, జిల్లా కలెక్టర్, ఖమ్మంని సంప్రదించి, భవిష్యత్తు అవసరాలకు సరిపడ నిర్మాణాలు అనగా రెసిడెంట్ డాక్టర్స్ భోధన సిబ్బంది వసతి గృహాలు, మెడికల్ కాలేజీ అనుబంధ భవన నిర్మాణాలు, వీటన్ని%శీ%టినీ పరిగాణ లోనికి తీసుకొని అందుబాటులో ఉన్న స్థల వైశాల్యమును బట్టి పుర ప్రముఖుల అభిప్రాయాలను సేకరించి నిర్ణయం తీసుకొని ఆధునిక హంగులతో విశాల ప్రదేశంలో నిర్మాణం జరగాలని, రాష్ట్రంలోని ఒక ప్రముఖ వైద్య కళాశాలగా ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలను రూపొందించాలని నిర్మాణ సంస్థ ని ఆదేశించడం జరిగింది.

# వనం నుండి జనంలోకి వచ్చిన వనదేవతలు,



- తల్లులు గద్దెల వద్దకు చేరడంతో జన సంద్రంలా మారిన మారాయి గూడెం (మినీ మేడారం) జాతర
- మొక్కులు చెల్లించుకున్న తెలంగాణ ఆంధ్ర చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాలనుంచి వచ్చిన వేలాది మంది భక్తులు
- సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు
- చత్తీస్గడ్ రాష్ట్రం సుకుమార్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ లక్మాలు

(కెరటం న్యూస్ ఫిబ్రవరి 29 దుమ్ముగూడెం)

తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మారుమూల ఆదివాసీ గ్రామమైన మారాయి గూడెంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర మంగళవారం ప్రారంభం అవ్వగా మూడవ రోజైన గురువారం నిండు జాతర నీ తలపించింది కీలక ఘట్టాలను దేవర బాలలు ఆలయ కమిటీ పూజారులు నిర్వహించారు ముందుగా దేవర బాలలైన సోడి శాంతమ్మ, అచ్చమలు ఆలయ జాతర నిర్వహణ కమిటీ తో పాటు జాతరలో పాల్గొన్న పలు ఆదివాసీల ఇంటి పేర్ల విలవేల్పులు చత్తీస్గడ్ అడవుల నుండి వనం ను తీసుకొని రాగా గ్రామస్తులు జాతరకు హాజరైన వందలాది మంది భక్తులు మేళ తాళాలతో డోలు వాయిద్యాలతో కొమ్ము నృత్యాలతో గిరిజన సాంప్రదాయ నృత్యాలతో దేవర బాలల పూనకాలతో గ్రామ పోలి మేరల వరకు ఊరేగింపుగా ఎదురెళ్లి వనదేవతలకు ఆదివాసి సాంప్రదాయాలతో ఆహ్వానం పలికి సమ్మక్క సారలమ్మ గద్దెలవద్దకు తేసుకుని వెల్లి అసిపనింప జేశారు అనంతరం మారాయి గూడెం గ్రామ శివారులో గల చిలకలగుట్ట నుండి దేవరబాలలు పూజారులు ఇలవేల్పులు ఆలయ కమిటీ వందలాది మంది భక్తులు ఊరేగింపుగా సంబరాలతో వెల్లి కోలాహలంగా సమ్మక్క తల్లిని గద్దెల వద్దకు తీసుకు వచ్చారు దీంతో జాతరలో ఎంతో పవిత్రంగా భావించే ప్రాముఖ్య మైన కీలక మైన ఈ గట్టాలను చూసెందుకు వచ్చిన వేలాదిమంది భక్తులతో మారాయి గూడెం జాతర ప్రాంతం జనసంద్ర%శీ%గా మారి కిక్కిరిసిపోయింది వనదేవతలను సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు ముక్కులు తీర్చుకునేందుకు భక్త జనం ఎగబడ్డారు మొక్కలు చెల్లించుకున్న తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ చత్తీస్గడ్ ఒరిస్సా ఇతర అనేక ప్రాంతాల నుండి వచ్చిన వందలాది మంది భక్తులు ఆలయ పరిసర ప్రాంతాలలోనే గుడారాలు ఏర్పాటు చేసుకొని భోజనాలు వండుకుని భుజించారు

**మినీ మేడారం మారాయి గూడెం సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎంపీ మాలోత్ కవిత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పలువురు ప్రముఖులు**

గురువారం మారాయి గూడెం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పలువురు ప్రముఖులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లు సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుని ముక్కులు చెల్లించుకోగా వారిటి తో పాటు దుమ్ముగూడెం ఎంపీపీ రేసు లక్ష్మి జడ్పిటిసి తెల్లం సీతమ్మ లతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు చత్తీస్గడ్ రాష్ట్ర ఎమ్మెల్యే లక్మ కుమారుడు సుక్మా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ లక్మ మారాయి గూడెం జాతరలో పాల్గొని సమ్మక్క సారల మతాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు



# తిరునాళ్ల పేరుతో భక్తుల దోపిడీ

- సీపీఎం జిల్లా నాయుకులు శీలం నర్సింహారావు

(మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి)

ప్రతి సంవత్సరం మధిర పట్టణంలో మహాశివ రాత్రి సందర్భంగా నిర్వహించే తిరునాళ్ళ మహో త్సవం అత్యంత జయప్రదంగా జరగాలని సిపిఎం పార్టీ కోరుకుంటున్నట్లు అ పార్టీ నాయకులు శీలం నరసింహారావు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో జర గాల్సిన మహోత్సవం, కేవలం కొందరి వ్యక్తుల లాభాల కోసం నాయకుల ప్రచారాల కోసం నిర్వహిస్తూ సాధారణ ప్రజలపై ధరల భారం మోపి వారి నడ్డి విరిచేటట్లుగా మారకూడదు అని శీలం అన్నారు. గత సంవత్సర నిర్వాహణ అనుభవాల దృష్ట్యా తిరుణాలలో ఏర్పాటు చేసే అతుక్కుల చక్రం(జాయింట్ వీల్ ) బ్రేక్ డాన్స్, హంస మరియు ఇతర ఆహ్లాదకరమైన ఏర్పాట్లు ఒక్కోదా నికి 70 నుండి 100 రూపాయలు వసూలు చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఉన్న కొబ్బరి కాయల నుండి పిల్లలు కొనుగోలు చేశే బురలు ఆట వస్తువుల వరకు నిర్వహించే ప్రతి కొట్టు పైన పన్నులు మరియు చేతివాటాలు ప్రదర్శిస్తూనే ఉన్నారు. దీనివల్ల సాధారణ చిన్న చిన్న వ్యాపా రస్తులు తీవ్రమైన నష్టాలను చవిచూశారు. కొబ్బరి కాయల పాట, పిల్లల ఆట



వస్తువుల పాట, పార్కిం గ్ పాట, అటుకుల చక్రం వగైరాలు నిర్వహణ కొరకు పాట,ప్రసాదలు పాట,దర్శనాలు టికెట్స్‌తో ఆదా యాన్ని రాపడుతున్నారు. దేవాలయ ఆధ్వర్యం లో మాత్రంప్రత్యేక స్నాన ఘట్టాల ఏర్పాటు. మహి ళా భక్తులకు మరుగు దొడ్ల ఏర్పాటువంటి కనీస సౌకర్యాలు కల్పించడంలో కూడా విఫలమవు తున్నారని అన్నారు.

**అధిక ధరల భారం**

సాధారణంగా మహాశివరాత్రి సందర్భంగా భక్తితో కుటుంబ సమేతంగా శివుని దర్శించుకుని తిరుణా లలో ప్రదర్శించే జాయింట్ వీల్ బ్రేక్ డాన్స్ డెవిల్స్ విల్ వంటి ఆహ్లాదకరాన్ని పొందడానికి వ్యవసాయ కూలీలు సాధారణ పేద రైతులు ఆలోచిస్తే వేలాది( సాధారణ కూలి, పేద రైతు రోజుకు సగటున 500రూ సంపాదిస్తే . భార్య ఇద్దరు పిల్లలు మొత్తం 4 మంది కుటుంబ సభ్యులకు జాయింట్ వీల్, బ్రేక్ డాన్స్, హంస, వంటి మూడు రకాల ఖర్చులు1200o అవుతాయి) రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుంది ఇదే తిరుణాలలో మధ్యతరగతి( జీతం నెలకు 50 వేల నుండి లక్ష వరకు ఉన్న వారికి ఉచితాలు ఎందుకు?) ఉద్యోగస్తులు పలు కుబడి కలిగిన రాజకీయ నాయకులు వారి బంధు వులకు మిత్రులకు ఉచితంగా పాసుల రూపంలో ఎలాంటి ఖర్చు లేకుండా ప్రత్యేక అవకాశాలు ఏర్పాటు ఏర్పాటు చేయడం జరిగింది. మధిర తిరుణాలలో మహా శివుని సాక్షిగా సాధారణ పేద ప్రజలు చెల్లించే అదనపు ధరలతో కొందరు ఉద్యో గస్తులు కొందరు రాజకీయ నాయకులు కొందరు పలుకు బడికల్గిన వ్యక్తుల ఖర్చులను లాభాలను సాధారణ ప్రజల నుండి రాబట్టడం దారుణమైన విషయం. తిరుణాల సందర్భంగా వేలాది మంది పెద్దమనుషులకు ఉచితంగా ఇచ్చే పాసులను ఆపివేసి సాధారణ ప్రజలకు టికెట్లను 25రు నుండి 50రు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలు చిన్న సన్న కారు రైతులు పేద ప్రజలు కుటుంబంతో కలిసి శివరాత్రి తిరుణాలను ఆ నందంగా గడిపే అవకాశం కల్పించాలని ధరలు తగ్గించాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన తప్పదని అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం మధిర మండల కార్యదర్శి మం దా సైదులు నాయకులు పడగంటి మురళి మద్దాల ప్రభాకర్ వజ్రానపు మధు పాల్గొన్నారు.



# వివాహ వేడుకకు హాజరైన సండ్ర

సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

వేంసూరు మండలం, కల్లూరుగూడెం గ్రామ బి.ఆర్.యస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వీరవెంకు వెంకటేశ్వరరావు - రాజేశ్వరి దంపతుల కుమార్తె జాను వివాహ వేడుకకు సండ్ర వెంకటవీరయ్య గారు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, మారోజు సురేష్, దొడ్డ వెంకటకృష్ణ రెడ్డి, గొర్ల శ్రీనివాసరెడ్డి ,యరసాని తతా రెడ్డి, మిరియాల ప్రసాద్, దొడ్డ చెన్నకేశవ రెడ్డి, మిద్దె శ్రీను, కోట వెంకటేశ్వరరావు, వీరవెంకు రమేష్, ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు, పోట్లాపుల సింహాద్రి రాజు,పురం కేశవులు, నిలపాల నరసింహారావు, ఖమ్మంపాటి మల్లయ్య, రావూరి శ్రీను, గాదె శ్రీనివాసరావు తదితరులున్నారు.

# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్
- దుండగులను వెంటనే శిక్షించాలి

(కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి)

ప్రజాసేవే పరమావధిగ పనిచేస్తున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు ను అభినందించాల్సింది పోయి ప్రతిపక్షాలు చేస్తున్న దాడిని మానుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... రామారావు రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకం అని మచ్చలేని రాజకీయ నేత అని అన్నారు. సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పదంలో నడిపిస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు రామారావు పై హత్య ప్రయత్నం, కత్తులతో విచక్షణ రహితంగా గాయపరచి దాడి చేసిన దుండగులపై పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేత పరికపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడం చాలా బాధాకరం అని అన్నారు. అదే విధంగా ఈ ఘటన జరగడం మూడోసారి అని అన్నారు, ఎవరో దుండగులు కాంగ్రెస్ నేతను గాయపరచడం



చాలా బాధాకరం అని అన్నారు. ఎవరైతే దోషులు ఉన్నారో వాళ్లను కఠినంగా శిక్షించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కాంగ్రెస్ తరపున కోరారు. తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామారావు ని ఆయన పరామర్శించారు, దాడి జరిగిన తీరుని అడిగి తెలుసుకున్నారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతిపక్షాల చిల్లర రాజకీయాల వల్ల రామారావు గౌరవ ప్రతిష్ట లకు ఎలాంటి భంగం కలిగించవని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని ప్రతిపక్షాలు గుర్తించాలన్నారు.

# పినపాక బ్రిడ్జి పై అధికారులు తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి : సిపిఎం

- నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

(వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి)

ఖమ్మం నుంచి రాజమండ్రి జాతీయ రహదారి పినపాక బ్రిడ్జి పై అధికారులు తీసిన గుంతలు వెంటనే పూడ్చాలి అని, ప్రమాదపు పరిస్థితుల్లో ఉన్న బ్రిడ్జి కి ప్రత్యామ్నాయంగా నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వర రావు డిమాండ్ చేశారు.గురువారం పినపాక బ్రిడ్జి పై అధికారులు రెండు వారాల క్రితం తీసి ఎలాంటి మర్మమ తులు చేయకుండా వదిలేసిన గుంతలు వద్ద సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాం బాబు మం డల కార్యదర్శి తోట నాగేశ్వరరావు మాట్లాడుతూ పినపాక బ్రిడ్జి పై గుంతలు మూలంగా అనేక మంది ప్రమా దాలకు గురి అయిన అధి కారులు స్పందించడం లేదని అన్నారు, 1990 దశకం ప్రారంభంలో నిర్మాణం చేసిన బ్రిడ్జి ప్రమాదపు పరిస్థితుల్లో



ఉందని భారీ వాహనాలు బ్రిడ్జి పై నుంచి వెళ్ళే టప్పుడు బ్రిడ్జి మొత్తం షేక్ అవుతుంది అని వెంటనే నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విప్పల మడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణా రావు, నీటి సం ఘం మాజీ ఛైర్మన్ కొల్లా వెంకటే శ్వర రావు, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బాజ్జోజ్ రమణ, కోటా ప్రేమ్, పుప్పాల నాగరాజు పాల్గొన్నారు




# పల్స్ పోలియో పై అవగాహన కార్యక్రమం

మధిర, కెరటం న్యూస్

మధిర మండల పరిషత్ కార్యాలయం సమావేశంలో ఎంపీడీఓ అధ్యక్షతన 03-03-2024(ఆదివారం) నాడు జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమ అవగాహనపై మండలం స్థాయి సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత , ఎంపీపీ లలిత , తహసీల్దారు వెంకటేశ్వర్లు, ఎంపీడిఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ ప్రభాకర్, మునిసిపల్ మేనేజర్ రవీందర్,వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గాంధీనగర్ కాలనీలో వరిగడ్డి వాము దగ్ధం

(కెరటం న్యూస్ ప్రతినిధి ఖమ్మం)

ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్ గ్రామం ఊరు చివర్లో ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ వద్ద అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో వరిగడ్డి వాము సుమారు 100 నుంచి 150 కట్టలు కాలినట్టు స్థానికులు చెబుతున్నారు. 10000 నుంచి 15000 రూపాయలు నష్టం వాటిలిందని బూరుగడ్డ నాగయ్య కన్నీరు మున్నూరు అవుతున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమాచారం అందించినప్పటికీ ఎటువంటి సందేశం అందించలేదు. అదేవిధంగా నిర్లక్ష్యమైన మాటలు మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ డ్రైవర్ అందుబాటులో లేదు అని నిర్లక్ష్యమైన సమాధానం చెప్పిన గాంధీ నగర్ కాలనీ గ్రామపంచాయతీ సెక్రటరీ వేషాల నాగరాజు పై స్థానికులు మండిపడుతున్నారు. కనీసం ఫోన్ చేసినా రెస్పాండ్ కాకుండా మరియు జరిగిన ప్రదేశంకు రాకుండా నిర్లక్ష్యమైన మాటలు మాట్లాడడం ఇదిగో వస్తున్న ఆదిగో వస్తున్న అని మాయమాటలు చెప్పి ప్రమాదం జరిగిన చోటుకు గత రెండు గంటల నుంచి ఫోన్ చేసినా స్పందించని సెక్రటరీ నాగరాజు. గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ లక్ష్మీనారాయణ తో సహా తో సహా ఫోన్ చేసినా స్పందించని అధికారి. ఈ స్పందనకి స్పందించని అధికారిపై ప్రజలు మండిపడుతున్నారు .



# దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో రెండవ రోజు ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతం

కెరటం న్యూస్ ఫిబ్రవరి 29 దుమ్ముగూడెం

దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రంలో రెండో రోజు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సర పరీక్ష ప్రశాంతంగా జరిగింది ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 262 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా 252 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరై పరీక్షలు రాశారు పదిమంది విద్యార్థులు గైరా హాజరు అయ్యారు. స్థానిక దుమ్ముగూడెం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇంటర్మీడియట్ బోర్డు ప్రతినిధి లు. సిట్టింగ్ స్క్వాడ్ గా వ్యవహ రించారు దుమ్ముగూడెం పోలీసులు పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాటు చేశారు



# బుచ్చిరెడ్డి పాలెంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మండలం బుచ్చిరెడ్డి పాలెం గ్రామంలో మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషి తో గ్రామంలో సిసి రోడ్ కు మధిర మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, గ్రామ శాఖ అధ్యక్షులు సంపసాల రామకృష్ణ లు శంకుస్థాపన చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మధిర మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, ఎస్టిసెల్ అధ్యక్షులు బాణావత్ రమణా నాయక్ పట్టణ ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కోట డేవిడ్ బొల్లెద్దు రాజేంద్ర, ముచ్చింతల రవి, మాజీ సర్పంచ్ దోర్నాల ప్రకాష్ రావు, దేవిశెట్టి సురేష్ ఆదిమూలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు%జ

# రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతీ పథకానని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:

**దుమ్ముగూడెంమండల. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు లంకా శ్రీనివాసరావు**

(కెరటం న్యూస్ ఫిబ్రవరి 29 దుమ్ముగూడెం)

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే నాలుగు పథకాలు అమలు చేసిందని మిగిలిన రెండు గ్యారెంటీలో కూడా మరి కొద్ది రోజుల్లో అమలు చేస్తారని దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) అన్నారు



మండల కేంద్రం లక్ష్మీనగరంలో గురువారం జరిగిన పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం మహాలక్ష్మి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క లు ఇతర మంత్రులు సమక్షంలో హైదరాబాద్ లో ప్రారంభించారన్నారు ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకున్న అర్హులైన గృహ విద్యుత్ వియోగదారులకి మార్చి నెల నుండి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ బిల్లు పథకం అమలు జరుగుతుందని తెలిపారు ప్రజా పాలన కార్యక్రమంలో నమోదు చేసుకోగా మిగిలిపోయిన అభ్యర్థుల సైతం ఎవరైనా ఉంటే ఆ ధైర్య పడకుండా తమ అప్లికేషన్లకు తెల్ల రేషన్ కార్డు ఆధార్ కార్డు కరెంటు మీటర్ బిల్లు జత చేసి ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకుని రసీదు పొందాలను తెలిపారు ఆర్థిక పరిస్థితులు అనుకూలించనప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు దేశంలో కొన్నేళ్లుగా గ్యాస్ సిలిండర్ ధరలు భారీగా పెరుగుతున్నాయని అయినప్పటికీ ఈ పెరిగిన ధరనుంచి సామాన్య మహిళలకు ఊరట కలిగించేందుకు గృహజ్యోతి పథకాన్ని ప్రకటించారని 500 కి గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా రాష్ట్రంలో 40 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందనీ కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు ఎటువంటి ఇబ్బందుల అయినా ఎదుర్కొని ప్రజా పాలన సాగిస్తుందని గిరిజన గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి పది కోట్ల రూపాయలు మంజూరు చేసిందనీ తెలిపారు బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో భద్రాచలం అభివృద్ధికి ఒక పైసా కూడా నిధులు మంజూరు చేయలేదని ఎద్దేవా చేశారు